ఆంధ్రప్రభ

గ్రేటర్ సమాచారం

విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

అల్వాల్, డిసెంబర్ 13(ప్రభన్యూస్) : విద్యుత్ షాక్ తగిలి కార్మికుడు మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన హేర్మన్ రహాని (20) ఫాల్ సీలింగ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈమేరకు అల్వాల్ పట్టణ పరిధిలోని ఎమ్ హెచ్ ఆర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం వద్ద ఫాల్ సీలింగ్ పనులు చేస్తున్న సమయంలో డ్రిల్లింగ్ మిషన్ కు విద్యుత్ వైర్ చుడుతుండగా కరెంట్ షాక్ తగిలి హెర్మన్ ప్రమాదానికి గురయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో అతను మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కోదండరాంని కలిసిన టీఎన్జీవో అధ్యక్షులు ముజీబ్

బంగారు తెలంగాణ ఏర్పాటులో కృషి చేస్తామని వెల్లడి

ప్రభన్యూస్,హైదరాబాద్ : టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) తెలంగాణ జేఏసీ మాజీ ఛైర్మన్, తెలంగాణ ఉద్యమ సారథి ప్రొఫెసర్ కోదండరాంని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో టీఎన్జీవో యూనియన్ ఉద్యోగులు నూతన ప్రభుత్వ ంతో కలిసి అన్ని సాంఘికసంక్షేమ కార్యక్రమాల్లో తమ సహాయం తప్పక చేస్తుందని, బంగారు తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర తప్పకుండా ఉంటుందని తెలిపారు.

పోలీసు వాహనంలో.. ముందు సీట్లోనే కూర్చోవాలి

సిటీబ్యూరో, ప్రభన్యూస్ : ప్రతి పోలీసు వాహనంలో.. డ్రైవర్ సీటు పక్కన సీటులోనే ఎస్సై, సీఐ, ఏసీపీ, డీసీపీలు కూర్చోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. విజబుల్ పోలిసింగ్ లో ఇలా, ప్రజలకు కనబడేలా కూర్చోవడం ఖచ్చితంగా నిబంధనేనని సూచించారు. దీనిని పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. అంతేకాదు విధినిర్వహణలో.. క్రమశిక్షణ కూడా ప్రధానమని, హోంగార్డు నుంచి డీసీపీ వరకు పద్ధతి ప్రకారం, ఇతరులు గౌరవించేలా వస్త్రాధారణ ఉండాలని స్పష్టం చేశారు. ఇలాంటి నిబంధనలను తాను కూడా ఖచ్చితంగా పాటిస్తానని.. సిబ్బంది కూడా పాటించాలని కోరారు. ఐపీసీ, సీఆర్పీసీ, ఈవిడెన్స్ యాక్టు లోబడి ఎస్సైలు, సీఐలు, ఏసీపీలు, డీసీపీలు కేసులు నమోదు చేయాలని, ఎవరూ కూడా విధులను ఉల్లంఘించేలా వ్యవహరించరాదని అన్నారు. రాత్రి 12 గంటల వరకు మాత్రమే రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, దుకాణాలకు అనుమతి ఉంటుందని, రాత్రి పన్నెండు తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా సరే, బాధ్యులైన సీఐలు, ఎస్సైలపై శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు. పోలీసుస్టేషన్ కు వచ్చే బాధితులకు..నిత్యం సీఐలు, ఎస్సైలు అందుబాటులో ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేక పోతే కూడా ఏమైతుందో కూడా మీరే చూస్తారని పేర్కొన్నారు. సీఐలు, ఎస్సైలపై ఏమాత్రం అవినీతి ఆరోపణలు వచ్చినా సరే, సహించేది లేదని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ప్రజలకు పారదర్శకంగా, నిస్పక్షపాతంగా సేవలు అందించాలని సీపీ అవినాష్ మహంతి చెప్పారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

పీజీ, పీహెచ్‌డీ కోర్సులకు కౌన్సెలింగ్ ప్రారంభం

రాజేంద్రనగర్, డిసెంబర్ 13 (ప్రభన్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమ య్యాయి. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పీ జీ, పీ హెచ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యా లయంలో బుధవారం కౌన్సిలింగ్ ప్రారంభ మైంది. కౌన్సిలింగ్‌ను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎం.వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈనెల 15, 16, 18 తేదీ ల్లోనూ ఈ కౌన్సిలింగ్ సాగనుంది. పీజీ స్టడీస్ డీన్ డాక్టర్ అనిత, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

మంచికే సపోర్ట్

నేరాలు చేసేవారిని అణిచివేస్తాం
చట్టాలను గౌరవించేవారికే గౌరవం
ప్రజలకు పారదర్శకమైన పోలిసింగ్‌ను అందిస్తాం
భరోసా కల్పించిన ముగ్గురు పోలీసు కమిషనర్లు
బుధవారం బాధ్యతలు స్వీకరించిన సీపీలు
సిబ్బందితో సమావేశం.. యాక్షన్ ప్లాన్ వివరణ
అవినీతి అధికారులకు చెక్ పెడతామని వార్నింగ్
డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు : కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నగర సీపీ
నిష్పక్షపాతంగా.. చట్టబద్ధంగా పని చేస్తాం : అవినాష్ మహంతి, సైబరాబాద్ సీపీ
సైబర్ నేరాల నిరోధానికి ప్రత్యేక కృషి : సుధీర్ బాబు, రాచకొండ సీపీ

భూ సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి : సుధీర్‌బాబు, రాచకొండ కమిషనర్

మహిళల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు చెప్పారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్లతో సమన్వయం ఏర్పరుచుకుని శాంతిభద్రతల రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేట్టు చూస్తామని చెప్పారు. భూ సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తామని తెలిపారు. రౌడీషీటర్లపై నిఘా ఉంటుందన్నారు. శాంతిభద్రతల రక్షణకు అవసరమైతే రిటైర్డ్ అధికారుల సలహాలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ సరఫరా వినియోగంపై ఉక్కుపాదం మోపుతామన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా విస్తృతస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సిబ్బంది సంక్షేమం పై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. సివిల్, ఏఆర్ బెటాలియన్, ట్రాఫిక్ తదితర విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటామని చెప్పారు. నానాటికీ పెరిగిపోతున్న సైబర్ నేరాలకు కళ్లెం వేయటానికి పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలపట్ల ప్ర జల్లో అవగాహన కల్పించటానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.

సిటీబ్యూరో, ప్రభన్యూస్ : ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబులు బాధ్యతలు స్వీకరించారు. తమపై నమ్మకంతో కీలకమైన హోదాల్లో కొనసాగేలా, బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా.. నిస్పక్షిపాతంగా..వేగంగా నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తామని చెప్పారు. డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చేందుకు కృషి చేస్తామని.. సమాజానికి ఏది ఉపయోగపడుతోందో..అది మాత్రమే అందించేలా చర్యలు తీసుకుంటామని, సమాజానికి హాని కలిగించే వాటిపై ఉక్కుపాదం మోపుతామని సీపీలు హెచ్చరించారు. కొత్త పోలీసు కమిషనర్లు..కొలువు దీరారు. బాధ్యతలు స్వీకరించిన ముగ్గురు సీపీలు, తమ యాక్షన్ ప్లాన్ ఏంటో ప్రకటించారు. అంతేకాదు బాధ్యతలు స్వీకరించిన అనంతరం, వెంటనే కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఏసీపీలు, డీసీపీలతో సమావేశమయ్యారు. ప్రజలకు పారదర్శకంగా పోలీసు సేవలు అందించకుంటే, చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి సిబ్బంది పనితీరుపై నిఘా ఉంటుందని, ఎవరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసేవారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు : కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ సీపీ

నగరంలో డ్రగ్స్ విక్రయించేవారు..ఇకపై ప్యాకప్ చేసుకోవాలని సీపీ హెచ్చరించారు. మాదక ద్రవ్యాల దందా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. సినీ పరిశ్రమలో ఉన్న కొందరు తరచూ డ్రగ్స్ పార్టీలు చేసుకుంటున్న విషయం తన దృష్టిలో ఉందన్నారు. త్వరలోనే సినీ పరిశ్రమ పెద్దలతో దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఇక నుంచి డ్రగ్స్ పార్టీలు చేసుకోవటం మానేయక పోతే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కొంత అవహేళనకు గురైందని చెబుతూ ఇకపై ఇలా ఉండదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మాద కద్రవ్యాలసమాజంలో అన్ని వర్గాల ప్రజలను పట్టి పీడిస్తున్నాయని చెప్పారు. సినీ పరిశ్రమ లో కూడా డ్రగ్స్ వాడకం గణనీయంగా ఉన్నట్టు తెలిసిందన్నారు. డ్రగ్స్అమ్మకందా రులపై ఎంత కఠిన చర్యలు తీసుకుంటామో వాటిని వినియోగిస్తున్న వారిపై కూడా అంతే స్థాయి చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిమాండ్ ఉంటేస్సప్లై ఉంటుందని, డిమాండ్ లేకుండా చేయటమే తమ లక్ష్యమని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా వదిలి పెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. సమాజంలో ఉన్న చెడ్డవారికే ఈ హెచ్చరిక అని వ్యాఖ్యానించా రు. చట్టాలను గౌరవించే వారితో పోలీసులు ఎప్పుడూ స్నేహ పూర్వకంగానే ఉంటారన్నారు.

నిష్పక్షపాతంగా.. చట్టబద్ధంగా పని చేస్తాం : అవినాష్ మహంతి, సైబరాబాద్ కమిషనర్

శాంతిభద్రతల పరిరక్షణకు నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా పని చేస్తామ న్నారు. కమిషనరేట్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేం దుకు తమ వద్ద ఉన్న అన్ని వనరులను ఉపయోగించు కుంటామన్నారు. అతి పెద్ద సమస్యగా మారినసైబర్ నేరాలను అరికట్టటానికి ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. ప్రజలకు అండగా మేమున్నామన్న భరోసాను కల్పిస్తామని చెప్పారు. కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. దీని కోసం కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తామని చెప్పారు. ఇక, మాదక ద్రవ్యాల దందాను కఠినంగా అణచి వేస్తామన్నారు. డ్రగ్స్ఎక్కడెక్కడి నుంచి వస్తున్నాయన్న దానిపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకుం టామని చెప్పారు. డిసెంబర్31న నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జరుపుకునే వేడుకలను పోలీసు నిబంధనలకు అనుగు ణంగా జరుపుకోవాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెడతామన్నారు.

మహారాజశ్రీ రాజోలు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.11/2023 మరియు ఐ.ఎ.నెం. 367/2023

బిట్వీన్:
1. నీలం సత్యనారాయణ మూర్తి వగైరాలు -వాదులు మరియు పిటిషనర్లు మరియు
2. నీలం వెంకట సూర్య చంద్ర శేఖర్ వగైరాలు -ప్రతివాదులు మరియు రెస్పాండెంట్

దావాలో సమన్లు మరియు పిటిషన్ లో నోటీసులు నిమిత్తం ప్రకటన

16వ ప్రతివాది : వావిలాల నాగలక్ష్మి భర్త లక్ష్మి మరియు 16వ రెస్పాన్డెంట్ నరసింహారావు, ఎల్‌ఐజి-53/12, 3వ ఫేజ్, కె.పి.హెచ్.బి. కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500072, రంగారెడ్డి డి.ఎం.సి. తెలంగాణ రాష్ట్రం

పై నెంబరు దావాలో వాదులు, మీ వగైరాలు పైన చేసిన దావాలను మరియు పిటిషను నెం. 367/2023లో 16వ ప్రతివాది మరియు 16వ రెస్పాన్డెంట్ అయిన మీకు కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము సమన్లు మరియు నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణము చేత, శ్రీ కోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన చేయడము అయినది.

కావున మీరు తేది: 02-01-2024 ఉ॥10.30గం.లకు మీరు స్వయముగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. అటుల కాని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీసుకొను తదుపరి చర్యలకు మీరు బాధ్యులు కాగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రాజోలు: 08-12-2023 సం/- పొన్నాడ సూర్యారావు వాదులు మరియు పిటిషనర్లు తరపు న్యాయవాది, రాజోలు, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సెలర్సాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్: యు65900డిఎల్2020పిఎల్సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారికే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **28.12.2023న మ॥12.00గం॥**లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరవిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	101042515387	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	02-05-2023	872706.80
జూబ్లీహిల్స్	101042515596	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	10-05-2023	112979.70
జూబ్లీహిల్స్	101042515684	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	13-05-2023	719369.10
జూబ్లీహిల్స్	101042515611	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	10-05-2023	143100.52
జూబ్లీహిల్స్	101042515650	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	11-05-2023	497396.96
జూబ్లీహిల్స్	101042516066	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	30-05-2023	241146.86
జూబ్లీహిల్స్	101042516063	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	29-05-2023	289003.73
జూబ్లీహిల్స్	101042516288	ఎ ఆర్ మాల భర్త అరిగె శేఖర్	తండ్రి మంతి కనకారావు	1 18 55 7, ఎం ఇ ఎస్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500015	08-06-2023	477467.39
జూబ్లీహిల్స్	101042516955	తాళ్లపూడి ప్రవళిక భర్త ఎల్ వి చంద్ర శేఖర్	తండ్రి రాధా కృష్ణమూర్తి	ఫ్లాట్ నెం. 3 బి లకస కె అపార్ట్‌మెంట్స్, బంజారాహిల్స్, రోడ్డు నెం. 11, ఖైరతాబాద్, ఖీం టెలికాం కార్యాలయము దగ్గర, హైదరాబాద్ టిఎస్ 500034	14-07-2023	1211768.46
జూబ్లీహిల్స్	101042517266	తాళ్లపూడి ప్రవళిక భర్త ఎల్ వి చంద్ర శేఖర్	తండ్రి రాధా కృష్ణమూర్తి	ఫ్లాట్ నెం. 3 బి లకస కె అపార్ట్‌మెంట్స్, బంజారాహిల్స్, రోడ్డు నెం. 11, ఖైరతాబాద్, ఖీం టెలికాం కార్యాలయము దగ్గర, హైదరాబాద్ టిఎస్ 500034	09-08-2023	620967.10
జూబ్లీహిల్స్	101042516653	బోడ వెంకటేశ్వర్	తండ్రి బోడ పురుషోత్తం	12 10 590 10 ఎ ఫ్లాట్ నెం. 1430, వారాసిగూడ, రోడ్డు నెం. 4 ఇందిరా నగర్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500061	27-06-2023	127775.62
జూబ్లీహిల్స్	101042518829	బోడ వెంకటేశ్వర్	తండ్రి బోడ పురుషోత్తం	12 10 590 10 ఎ ఫ్లాట్ నెం. 1430, వారాసిగూడ, రోడ్డు నెం. 4 ఇందిరా నగర్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్, ఆం.ప్ర. 500061	10-11-2023	100491.50
జూబ్లీహిల్స్	101042514060	మర్రిపూడి సాయికుమార్	తండ్రి మర్రిపూడి నరసింహా	8 2 33, పంజాగుట్ట, ప్రతాప్ నగర్, ఖైరతాబాద్, హైదరాబాద్, ఎపి 500082.	02-03-2023	135103.31
జూబ్లీహిల్స్	101042517354	కల్వూరి ఎస్ ఫణీంధర్	కేరాఫ్ కల్వూరి నాగేశ్వర రావు	ఎల్ 1004 10వ అంతస్తు, మజేస్ బండ, అపర్ణ సెరేన్ పార్క్, కొండాపూర్, కెవి రంగారెడ్డి, టిఎస్ 500084	14-08-2023	188351.97

వేలం తేది : 28-12-2023న మ॥12.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్